ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us &
Empower their Academic Excellence
with Ethical Foundations
INDIRA
VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 137 మంగళవారం 20-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



# నాడు బేడీలు.. నేడు వెలుగులు

- బీఆర్ఎస్ హయాంలో పోడు భూములివ్వమంటే దాడులు
- మేం భూములు పంచడమే కాక ఉచిత సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం
- కడుపు నిండా విషం ఉన్న వారికి సర్కారు చేసే మంచి కనిపించదు
- లబ్ధిదారులకు గుర్తుంటే చాలు.. సోషల్ మీడియా సన్నాసులు లెక్కేకాదు
- రూ.12,600 కోట్లతో 2.70 లక్షల మంది రైతులకు
- ఇందిర సౌర గిరి జలవికాసం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్ జిల్లా మాచారంలో జలవికాసం పథకం ప్రారంభం
- మంత్రులతో కలిసి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి సీఎం
- ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు.. పట్టువస్త్రాల సమర్పణ

**మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్, మే 19:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు బేడీలు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేడు అదే పోడు రైతులకు తాము భూములు పంచడమే కాకుండా.. ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇచ్చి పండ్లతోటలు పెంచే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం రూ.12,600 కోట్లతో ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారంలో ఈ ప?థకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. 27 మంది రైతుల పండ్ల తోటలకు ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్లను స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో 2.70 లక్షల మంది రైతులకు ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇదే కాకుండా అచ్చంపేట నియోజకవర్గంలో వచ్చే వంద రోజుల్లో విద్యుత్ మోటార్లను తొలగించి కేవలం సోలార్ ఆధారిత పంపు సెట్లు వందశాతం బిగించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే కొత్తగా వచ్చిన ఐఏఎసను డిప్యుటేషన్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఈ పథకం లబ్ధిదారుల్లో డిగ్రీ చదివిన వారిని రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు శిక్షణ ఇచ్చేందుకు పంపించాలని, వారికి గౌరవ వేతనం కూడా ఇవ్వాలని అన్నారు. సోలార్ పంపుసెట్లను రైతులు బిగించుకోవాలంటే వారికి సాగు కోసమే కాకుండా సోలార్ విద్యుత్ అదనపు ఉత్పత్తి ద్వారా నెలకు రూ.5 వేల వరకు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇందిర సౌర గిరి జలపథకాన్ని నల్లమల డిక్లరేషన్‌గా పేర్కొని.. ఈ పథకం కింద చేసే పనుల డిక్లరేషన్‌ను ఆవిష్కరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పి.. ఫాంహౌస్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేసుకొని క్వింటా రూ.4200కు విక్రయించారని సీఎం రేవంత్ అన్నారు. తాము మాత్రం సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రైతులు గత వానాకాలంలో 1.56 కోట్ల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 1.35 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని చెప్పారు. 16 నెలల కాలంలో వ్యవసాయానికి రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇందులో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. ఒకప్పుడువర్సిటీల్లో, కాలేజీల్లో విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్లు వేయాలని ధర్నాలు చేసేవారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాత్రం వరుస నోటిఫికేషన్లకు ప్రిపేర్ కావడం సాధ్యం కాదంటూ నోటిఫికేషన్లను వాయిదా వేయాలని ఆందోళనలు చేసున్నారని తెలిపారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్‌లో మరో లక్ష ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్స్ చార్జీలు 200 శాతం కాంగ్రెస్ ప్రభుత్వమే పెంచిందన్నారు.

# భారత్.. ధర్మసత్రం కాదు!

- ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో ఇబ్బందులు
- శరణార్థుల అంశంపై సుప్రీం వ్యాఖ్యలు
- ఆశ్రయం కోరిన శ్రీలంక జాతీయుడి పిటిషన్ తిరస్కరణ



**న్యూఢిల్లీ, మే 19:** భారత్‌లో ఆశ్రయం కోరుతూ ఓ శ్రీలంక జాతీయుడు వేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ధర్మశాల (ఉచిత సత్రం) కాదని, ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో దేశం ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంది. అసలు ఇక్కడ స్థిరపడేందుకు మీకేం హక్కు ఉందని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఎల్‌టీటీఈతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో 2015లో ఒక శ్రీలంక జాతీయుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. 2018లో ట్రయల్ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద అతన్ని దోషిగా తేల్చి, 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అయితే 2022లో అతను మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. అయితే శిక్ష పూర్తయిన వెంటనే దేశం విడిచి వెళ్లాలని స్పష్టం చేసింది. దీనిపై నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, తిరిగి తమ దేశానికి వెళ్తే తన ప్రాణాలకు ముప్పు అని వాదించాడు. అంతేగాక తన భార్య, పిల్లలు కూడా భారత్‌లోనే స్థిరపడ్డారని పేర్కొన్నాడు. దాదాపు మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, బహిష్కరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, తనకు ఇక్కడే ఆశ్రయం అవకాశం కల్పించాలని పిటిషనర్ అయిన శ్రీలంక తమిళుడు అభ్యర్థించాడు. పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ జరిపింది. 'ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శరణార్థులందరికీ భారత్ ఆశ్రయం ఇవ్వాలా? మేం ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో ఇబ్బంది పడుతున్నాం. విదేశీ శరణార్థులను ఆశ్రయించేందుకు ఇదేమీ ధర్మశాల కాదు' అని జస్టిస్ దత్తా అన్నారు. రాజ్యాంగంలోని 19, 21 అధికరణలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషన్ తరఫు న్యాయవాది వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషనర్‌ను చట్టప్రకారమే కస్టడీలోకి తీసుకున్నారని, అతని నిర్బంధం ఆర్టికల్ 21ను ఉల్లంఘించ లేదని, అదేవిధంగా ఆర్టికల్ 19 అనేది భారత్ పౌరులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది.

## హైడ్రా ఉద్యోగాలకు పోటెత్తిన నిరుద్యోగులు

హైదరాబాద్ సిటీ/కేపీహెచ్‌బీ కాలనీ, మే 19 (ఆంధ్రజ్యోతి): హైడ్రాలో డ్రైవర్లుగా చేరేందుకు నిరుద్యోగులు పోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి చేరుకుని దరఖాస్తులతో బారులు తీరారు. గంటల తరబడి లైనులో నిరీక్షించి వాటిని అందజేశారు. సంస్థలోని విపత్తుల నిర్వహణ, ప్రభుత్వ ఆస్తుల పర్యవేక్షణ తదితర విభాగాల్లోని వాహనాలను నడిపేందుకు 200 మంది డ్రైవర్లు కావాలంటూ నోటిఫికేషన్ విడుదల అయింది. 2022-23లో కానిస్టేబుల్ పరీక్షలు రాసి.. తక్కువ మార్కులతో ఉద్యోగాలకు దూరమైన వారికి మాత్రమే అవకాశం ఇవ్వనున్నట్టు అందులో పేర్కొన్నారు. 19, 20 తేదీల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించగా.. సుమారు 850 మంది దరఖాస్తు చేశారని హైడ్రా వర్గాలు తెలిపాయి. రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ తుది ఫలితాల జాబితా ఆధారంగా.. అందులో పేర్లున్న వారి నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించారు.

## 3 రోజుల్లో 11 మంది పాక్ గూఢచారుల అరెస్ట్

**పంజాబ్, హరియాణా, యూపీలో అదుపులోకి**



న్యూఢిల్లీ, మే 19:
పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత పాక్ గూఢచర్య కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై పోలీసులు దృష్టి సారించారు. దేశవ్యాప్తంగా అలాంటి వారిని అదుపులోకి తీసు కుంటున్నారు. గడిచిన మూడు రోజుల్లోనే 11 మంది 'పాక్ గూఢచారుల'ను అరెస్ట్ చేశారు. భారతదేశ భద్రతకు సంబంధిం చిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో హరియాణాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాతోపాటు ఓ సెక్యూరిటీ గార్డు, యాప్ డెవలపర్, విద్యార్థులు, సామాన్యులు ఉన్నారు. గజాలా, యమీన్: జ్యోతితో పాటు పంజాబ్‌లోని మలేర్‌కోట్లకు చెందిన 32 ఏళ్ల వితంతువు గజాలా, యమీన్ మహమ్మద్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. యమీన్ ఆర్థిక కార్యకలాపాలు, వీసా సంబంధిత అంశాల్లో పాక్ హైకమిషన్ మాజీ ఉద్యోగి డానిషతో కలిసి పనిచేసినట్లు పోలీసులు తెలిపారు.
తారిఫ్: నుహ్‌కే చెందిన తారిఫను కూడా పోలీసులు అరెస్టు చేశారు. పాకిస్థాన్ రాయబార కార్యాలయానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తనకు సిమ్ కార్డులు అందించినట్లు విచారణలో చెప్పాడన్నారు. అతను తరచుగా పాకిస్థాన్ వెళ్లేవాడు. నౌమాన్ ఇలాహీ: ఐఎసఐ ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతున్న నౌమాన్ ఇలాహీ(24)ని పానిపట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను యూపీకి చెందినవాడు. ఓ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడని, పాక్‌కు సున్నిత సమాచారాన్ని చేరవేస్తున్నాడని పోలీసులు తెలిపారు.

## ఆదివాసీ మహాగర్జన సభలో "మారుమ్రోగిన ఆదివాసి హక్కుల శబ్దం"

- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి తో ఆదివాసీ హక్కుల పోరాటం సాగిద్దాం..
- ఏజెన్సీలో 100% ఆదివాసీలకే ఉద్యోగాలు కేటాయించాలి.
- 1956 లోనే అంబేద్కర్ వీళ్ళను విముక్త జాతుల అన్నారు, ట్రైబల్స్ లో చేర్చరాదు అన్నారు దీనికి సంబంధించిన చారిత్రక ఆదారాలు ఉన్నాయి.

5 లో..




తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 19: 18 తారీకు ఆదివారం ఒక నాటి ఆదివాసీల బొగ్గుట్ట , నేటి ఇల్లందు సింగరేణి హైస్కూల్ ప్రాంగణమంతా ఆదివాసీ జనం, తమ చట్టాల అమలు, హక్కుల సాధన , జాతి అస్తిత్వ నినాదాల తో హోరెత్తించింది. ఈ సందర్భంగా ఆదివాసీల సంప్రదాయ రేలా నృత్యాలు, వాయిద్యాల నడుమ ఆదివాసీ మహా గర్జన విజయవంతం అయ్యింది" . ఇది 9 డిసెంబర్ 2025 న జరుగబోయే పూర్తి స్థాయి ఆదివాసీ మహాగర్జన సభకు సన్నాహక సభ నిర్వహించి, మలిదశ ఆదివాసీ హక్కుల పోరాటానికి నాందిగా నిలిచింది.

## చెంచుబిడ్డల అరెస్టు.. సీఎం నిరంకుశత్వానికి నిదర్శనం

- తక్షణమే వారిని విడుదల చేయాలి
- కాంగ్రెస్ అసమర్థ పాలనను
- ప్రజలు గుర్తిస్తున్నారు: హరీశ్‌రావు



హైదరాబాద్, మే 19 : నల్లమల బిడ్డనంటూ గొప్పలు చెప్పుకొనే సీఎం రేవంత్‌రెడ్డి.. తనను కలిసేందుకు వచ్చిన అమాయక చెంచుబిడ్డలను అరెస్టు చేయించడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించడమే ప్రజా పాలనా..? అంటూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రసంగంలో తమ పరిపాలన ప్రయోజనాలను ప్రజలు పదేపదే గుర్తుచేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నారన్నారు. హామీలు అమలు చేయడం లేదని కాంగ్రెస్ అసమర్థ పాలనను పదేపదే గుర్తుచేసుకుంటున్నది మాత్రం వాస్తవమని హరీశ్ ఎద్దేవా చేశారు. విద్యాభరోసా పేరిట రూ.5 లక్షల కార్డు కోసం విద్యార్థులు... 2 లక్షల ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, పింఛన్లు ఎప్పుడు పెంచుతారా? అని వయోవృద్ధులు, దివ్యాంగులు ఎదురు చూస్తు న్నారన్నారు. నాగర్‌కర్నూల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరేందుకు ప్రయత్నించిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదని, తమ సంక్షేమం కోసం ఐటీడీఏ పీవోగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడంలో తప్పేముందని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన చెంచు ప్రతినిధులను, అమ్రాబాద్ పోలీసుస్టేషన్లో నిర్బంధించిన చెంచు బిడ్డలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రతి పాఠశాల లో 25% సీట్లు పేదలకు ఉచితంగా ఇవ్వాలి

## పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిరగాని భిక్షపతి గౌడ్

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 19 :** విద్యా హక్కు చట్టం-2009 సెక్షన్ 12(1) ప్రకారం ప్రతి పాఠశాలలో 25% సీట్లు పేదలకు ఉచితంగా ఇవ్వాలి ప్రభుత్వాన్ని ఓ ప్రెస్ నోట్ ద్వారా చేశారు, దీనికోసం ప్రత్యేకమైన పోర్టల్ ను రూపొందించాలని ఆ వెబ్సైట్ ద్వారానే అడ్మిషన్లు నిర్వహించాలని కోరారు, పలు రాష్ట్రాలలో అమలవుతున్న తీరును గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేసి పేద విద్యార్థులకు మరియు తల్లిదండ్రులు లేని వారికి ప్రైవేట్ పాఠశాలలో ఉచితంగా చదివే విధంగా అవకాశం కల్పించాలని కోరారు, అదేవిధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, కార్పొరేట్ విద్యా సంస్థల పేరుతో లక్షల రూపాయల ఫీజులు దండుకుంటూ ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తు తల్లిదండ్రులను ఆర్థికంగా లూటి చేస్తున్న విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తక్షణమే రీ ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు, గురుకులాలకు మరియు హాస్టళ్లకు సొంత పక్క భవనాల నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు,

# పెద్దవంగర కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి, జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మే19**
పెద్దవంగర మండలం సాయి గార్డెన్లో జరిగిన మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మండల కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తోంది. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తిమేరకు కృషి చేయాలి. కొత్త ప్రాతినిధ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలి. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ఆదేశాల మేరకు సమర్థవ ంతంగా ముందుకు వెళ్లాలి అని అన్నారు.ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. తొర్రురు పట్టణం మరియు మండలంలో పార్టీని శక్తివంతంగా నిలబెట్టేందుకు గ్రామాల వారీగా కార్యవర్గాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రతి కార్యకర్త లో సాన్నిహిత్యం పెంపొందించి, బూత్ స్థాయిలో పార్టీ మద్దతుదారులను సమీకరించడం మా లక్ష్యం. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలన్నదే ప్రధాన ధ్యేయం అని అన్నారు.. మహబూబాబాద్ జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి మాట్లాడుతూ..ప్రతి మండలంలో తగిన సమన్వయంతో సమీకృతంగా పని చేయడం ద్వారా పార్టీని తిరిగి బలోపేతం చేయవచ్చు. యువతకు ప్రాధాన్యం ఇస్తూనే అనుభవజ్ఞుల సహకారం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందున వచ్చే ఎన్నికల్లో విజయం సాధించగలగాలని విశ్వాసం ఉంది అని చెప్పారు..ఈ సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువనాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం పార్టీని బలోపేతం చేసే కార్యాచరణపై చర్చించారు..

# తొర్రురులో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మే19**
తొర్రురు మండలం రెడ్డి గార్డెన్లో జరిగిన తొర్రురు పట్టణ మరియు మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం తొర్రురులో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , మండల కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తోంది. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తిమేరకు కృషి చేయాలి. కొత్త ప్రాతినిధ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలి. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ముందుకు వెళ్లాలి అని అన్నారు..ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.తొర్రురు పట్టణం మరియు మండలంలో పార్టీని శక్తివంతంగా నిలబెట్టేందుకు గ్రామాల వారీగా కార్యవర్గాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రతి కార్యకర్త లో సాన్నిహిత్యం పెంపొందించి, బూత్ స్థాయిలో పార్టీ మద్దతుదారులను సమీకరించడం మా లక్ష్యం. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలన్నదే ప్రధాన ధ్యేయం అని అన్నారు..మహబూబాబాద్ జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి మాట్లాడుతూ.ప్రతి మండలంలో తగిన సమన్వయంతో సమీకృతంగా పని చేయడం ద్వారా పార్టీని తిరిగి బలోపేతం చేయవచ్చు. యువతకు ప్రాధాన్యం ఇస్తూనే అనుభవజ్ఞుల సహకారం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందున వచ్చే ఎన్నికల్లో విజయం సాధించగలగాలని విశ్వాసం ఉంది అని చెప్పారు..ఈ సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువనాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం పార్టీని బలోపేతం చేసే కార్యాచరణపై చర్చించారు..

# జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం రైతు వేదికలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి మే 19**
పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జీలుగు (పచ్చిరొట్ట పైరు) విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా నేల నాణ్యత మెరుగవుతుంది. ఇవి పోషక విలువలతో కూడిన ఆహారధాన్యాలుగా ఉపయోగపడతాయి. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేలా ఈ విత్తనాలను సబ్సిడీతో అందిస్తున్నాం. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని అన్నారు..ముఖ్యంగా పచ్చిరొట్ట పంటలు (జీలుగు వంటి వాటి) సాగుతో నేల ఉరుగుజ్జుపడుతుంది, మన్నెం ఫలవంతంగా మారుతుంది. ఇదొక ఆహార భద్రతా పంటగా కూడా పనిచేస్తుంది. అందుకే ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీతో ఈ విత్తనాలను అందిస్తోంది. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు..మరింతగా, రైతులకు పంటల తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువస్తోందని, వాటిని గ్రామస్థాయిలో ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు ..పంటల విస్తరణ, సమర్థవంతమైన సాగు పద్ధతులు, నీటి వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల సాగుపై సాంకేతిక మార్గదర్శకాలను అధికారులు అందజేశారు..

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి మే19**
పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ చిట్యాల యకయ్య కుమారుడు, రఘు, రవళి దంపతులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆశీర్వదించారు..వివాహ అనంతరం నూతన వధూవరుల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే, వారికి అక్షింతలు వేసి, సాంప్రదాయబద్ధంగా ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని కోరుకుంటున్నాను. కుటుంబ బంధాలు, విలువలు అనే అంశాలు మన సంస్కృతి ప్రాతినిధ్యం వహిస్తాయి. అని తెలిపారు..ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ యకంత రావు, స్థానిక నేతలు, మీడియా ప్రతినిధులు, సన్నిహితులు పాల్గొన్నారు..

# ఎర్రబెల్లి సోషల్ మీడియాకు ఎదురు దెబ్బ

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో చేరిక**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా జోగు కృష్ణ కాంగ్రెస్ తీర్థం**



**తొలి సమయం పాలకుర్తి మే 19**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియ శిష్యుడిగా గుర్తింపు పొందిన బొమ్మెర గ్రామానికి చెందిన జోగు కృష్ణ, పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు..గౌరవ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జోగు కృష్ణ ఎమ్మెల్యే సమక్షంలో కండువా కప్పించుకుని కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. మా అభివృద్ధి పథాన్ని చూసి రాజకీయంగా చురుకైన యువత పార్టీ వైపు రావడం గర్వకారణం. పార్టీలో కొత్తగా చేరుతున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. వారి అభిప్రాయాలు, ప్రతిభను గౌరవించి, సముచిత స్థానం కల్పిస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేసే వేదిక, అందుకే యువత, ప్రజలు ఇప్పుడు మాతో ఉన్నారు అని అన్నారు..ఈ చేరికతో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియాకు గట్టి ఎదురు దెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ప్రశ్నించే వారిపై దొంగతనం కేసులు

**బయపెట్టడానికే ఈ బెదిరింపులు.**

**సమస్యకు బాద్యులు అయిన వారిపై చర్యలు ఉండాలి**



**తొలి సమయం మహబూబాబాద్ మే 19:**
ఇందిరమ్మ ఇండ్లపై అవినీతి జరగకుండా అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు రావాలనే ప్రయత్నం లో భాగంగా కొంత మంది యువకులు రాజులకొత్త పెల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల పై ఓ నజర్ వేయగా.. కొంతమంది అనర్హులపై వేటు పడింది, అయితే గ్రామ కార్యదర్శి యాకుబ్ రెడ్డి తన అవినీతి జోలికి రాకుండా ప్రశ్నించే గొంతుల పై అక్రమ దొంగ కేసులు పెడుతున్నాడని సోషల్ జస్టిస్ పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు వరిపెల్లి అనిల్ కుమార్ ఆరోపణలు చేసారు.

**అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..**

నామిత్రుడు కొండ శ్రీనాథ్ హైదరాబాద్ లో ఉద్యోగరీత్యా గత కొన్ని నెలలు గా ఉంటున్నామన్నారు.ఇటీవలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టు గ్రామం లో కార్యదర్శి పర్యవేక్షణ ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో లో తయారు అయ్యింది, అందులో కొంతమంది అనర్హులు ఉన్నట్లు గమనించిన అజ్ఞాత వ్యక్తులు లేదా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబెర్స్ ఎవరో ఒకరు బహిర్గత చేసారు, అనోటా ఈనోటా పడి అధికారుల దృష్టికి రాగా 10మంది అనర్హులను తొలగించారు, అయితే ఎంకి పెళ్లి ముత్తి చావుకొచ్చినట్లు కార్యదర్శి అవినీతి కారకులం మేమే అయ్యామనే అక్కసు తో మాపై గ్రామం పంచాయితి లో ఫైల్స్ దొంగతనం మోపే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. వాస్తవంగా ఆ లిస్టు బయటకు రావడానికి కారకులు ఎవరు అనే కోణం లో కాకుండా, ప్రశ్నించే గొంతులు అయిన మమ్ములనే బాద్యులను చేస్తూ దొంగతనం కేసులు పెట్టడాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు విచారణ చెయ్యాలని,సమస్య కు బాద్యుల అయిన వారిపై చర్యలు తీసుకోవాలని వరిపెల్లి కుమార్ కోరారు.

# అల్లుడిని చంపిన కేసులో నిందితుల అరెస్ట్



**తొలి సమయం, మహబూబాబాద్ మే 19:** అల్లుడిని చంపిన కేసులో ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూసాయి

**నిందితుల వివరాలు:**

ఎ1.బానోత్ వీరన్న తండ్రి మున్య (లేట్), 55 dŸo.రాలు, లంబాడ, వ్యవసాయంఎ2. లకవాత్ ఏ బానోత్ మౌనిక ,w/o బాల , 24 సం, గృహిని ఎ3. బానోత్ కైల భర్త వీరన్న , 45 సం, కూలి మృతుడు:లకావత్ బాలా , తండ్రి రాములు , 30 సంవత్సరాలు , లంబాడ, డ్రైవర్ ,నివాసం: ప్రస్తుతం హైదరాబాద్ N/o భల్లార్ష, మహారాష్ట్ర.డి ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం బల్హార్ష ప్రాంతానికి చెందిన లకావత్ బాల అను వ్యక్తితో పెళ్లి చేసినాడు, వారికి ఇద్దరు కుమారులు. గత 5 సం,,ల నుండి భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాదులో పని చేసుకుంటూ నివసిస్తూన్నారు. ఈ క్రమంలో మృతుని భార్య మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో గొడవలు జరిగే క్రమంలో మృతుని భార్య మౌనిక ధర్మారం తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి రాగా, ఇట్టి విష యంలో తేదీ:17/5/2025 రోజున సాయంత్రం మృతుడు అగు లకావత్ బాల మరియు తన అన్న లకావత్ బావుసింగ్ లు ఇద్దరు ధర్మారం తండాకు వెళ్లి బాల తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ పడుచుండగా ఇంతలో తన భార్య మరియు అత్తమామలు అందరూ గొడవపడి మృతుడిని చంపాలనే ఉద్దేశంతో మృతుడి కళ్ళల్లో కారం చల్లి, చేతులతో కొట్టి, మామ బానోత్ వీరన్న కత్తితో మృతిని ఛాతి ఎడమవైపున పొడవగా రక్త గాయాలతో ఉన్న మృతుడిని అంబులెన్స్ లో మహాబు బాబ్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రాత్రి 10 గంటల సమయంలో చనిపోయినాడు ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన విషయంలో ప్రతిబ కనపరచిన మహబూబాబాద్ రూరల్ సర్కిల్ సీఐ.పి సర్వయ్య , కేసముద్రం ఎస్సై జి.మురళీధర్ , పి ఎస్సై కే.రవికిరణ్ మరియు సిబ్బంది ఐలయ్య, రాజు, వెంకన్న, రాజేందర్ లను శ్రీయుత గౌరవ ఎస్పీ, మహబూబాబాద్ అభినందించారు.

# ఎర్ర బెల్లికి సోషల్ మీడియా టీమ్ ఎదురు దెబ్బ

**మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం అన్యాయం**

**మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు త్రాగు, సాగునీరు అందించాలి**

**గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల**

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 19:** కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించేందుకు విడుదల చేసిన జీవో నెంబర్ 98 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గార్ల పట్టణ కేంద్రంలో గోదావరి జల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మున్నేరు ప్రాజెక్టును పెండింగ్ లో ఉంచి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. మున్నేరు ప్రాజెక్టును జీవోలకు, సర్వేలకు పరిమితం చేసి ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగునీరు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేయడమే గాక మున్నేరు నీళ్లను సైతం ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేసే కుట్రలో భాగంగానే మున్నేరు నీటిని సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించడానికి 98 జీవోను విడుదల చేస్తూ 162 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టడానికి సిద్ధపడిందని ఆరోపణలు చేశారు 100 కోట్లతో రూపాయలతో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే గార్ల, డోర్నకల్, కారేపల్లి, కామేపల్లి, ఖమ్మం రూరల్ మండలాలకు సాగు, తాగు నీరు అందుతుందని తెలిపారు. పాలక పక్షాలు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల పట్ల పూర్తి వివక్ష పూరిత వైఖరి అవలంబించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. జీవో నెంబర్ 98 ను రద్దు చేసి, మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగు నీరు ఇచ్చేంత వరకు




ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు గుగులోత్ సక్రు, గౌని భద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఎం నాయకులు సొంగు నాగేంద్ర పవన్ కుమార్, టీజేఎస్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, బిఆర్ఎస్ నాయకులు ముంగి రాములు, మహిళా శ్రేణులు డి శారద, ఏ అనసూర్య, ఎం భారతి, బి రాధ, నరసింహ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ , మల్లి బాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.మే, 19.** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఆలోత్ ప్రేమ్ కుమార్ - కాంతి ల కూతురు వెన్నెల- నరేష్( గార్ల మండలం- కోట్య తండా, గ్రామానికి చెందిన ధరావత్ బీమా- బోడి ల కుమారుడు) ల జరుగు వివాహ కార్యక్రమంలో , మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా డబ్బులు మంజూరు అవుతాయని, గత ప్రభుత్వంలో ఇండ్లు మొదలుపెట్టి, పూర్తి కానటువంటి ఇండ్లకు కూడా ప్రభుత్వం ఇవ్వాల్సి వస్తుందని, గత ప్రభుత్వం కేవలం రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని వారి పార్టీ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేసిందని, కానీ ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా రాజకీయాలు వర్గాలకు అతీతంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, భవిష్యత్తులో అర్హులైన వారి అందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మల్లి బాబు యాదవ్ సూచించారు ఈ కార్యక్రమంలో ఆలోత్ మోహన్ ఆ లోతు శివ ఆలోతు లక్కు, కవిరాజ్ గుగులోతు చింటూ, మా లోతు భాస్కర్, మాలోత్ బావ సింగ్ ఆలోత్ కోటేష్, లకావత్ మాణిక్ గాంధీ, భూక్య రమేష్, మూడు బావ్ సింగ్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ - శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి సేవలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**తొలిసమయం, ఇల్లందు.మే, 19.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని చింతల( మరం ) చెరువు కట్ట, గోవర్ధనగిరి కాలనీ నందు 13వ శతాబ్దంలో ప్రతిష్టించబడిన శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ఆలయముకు ఒక ప్రత్యేకత ఉన్నది. మహాశివరాత్రి రోజు ఎక్కడ లేని విధంగా సాక్షాత్తు శివలింగంపై సూర్యకిరణాలు ప్రసరించబడటం ఒక విశిష్టమైన ప్రత్యేకత గా ఉన్నది. మొదట ధూప దీప నైవేద్యంతో మహోజ్వలంగా వెలుగొంది నప్పటికీ, క్రమేపి కొంతకాలానికి సరైన బాధ్యతలు ఎవరూ తీసుకోకపోవడంతో శిథిలావస్థకు.చేరుకున్నది. ఆలయ నేటి ధర్మకర్త అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు యాదవ్ గారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విద్యారణ్య మహాభారతి స్వామి వారి పర్యవేక్షణలో ఆత్మలింగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ కార్యక్రమం సందర్భంగా ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమై 19వ తేదీ వరకు అనగా నేటితోజీర్ణోద్ధరణ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవము లు నిర్వహించబడినవి. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా ఆత్మ లింగేశ్వర స్వామిని దర్శించుకుని, ఆలయ వైభవాన్ని ఘనతను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న పూజారులచే తెలుసుకున్నారు. ఎంతో ఘన కీర్తి



ఉన్న ఈ ఆలయము ఈరోజు ఒక యాదవ బిడ్డ చేత ఎన్నోవ్యయ ప్రయాసలకోర్చి ఈ కార్యక్రమం నిర్వహించబడటం చాలా గొప్ప విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్లాల యాకయ్య పుట్ట ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కావేటి రమేష్, శివ యాదవ్, రాజలింగం రాజేందర్ యాదవ్ మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి

## ఘనంగా కళ్యాణ మహోత్సవం

**తొలిసమయం, ఇల్లందు.మే, 19.** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం తోడితలగూడెం గ్రామపంచాయతీ లో ని 133 సంవత్సరాలు అతి ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ శ్రీ శ్రీ.లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేంద్రర్ఈ కార్యక్రమంలోజిల్లా ఉద్యమ సీనియర్ నాయ, ఈ బి జి కే ఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాద్,ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావసింగ్ నాయక్,ఇల్లందు పట్టణ కమిటీ గిన్నారపు రాజేష్, సొత్తాల హరి కృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మూలుగుండు ఉపేందర్, మునిగంటి శివ, ఇల్లందు మండల యువజన నాయకులు భుక్యే సురేష్, తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో శ్రీ ఆదిత్య సాయి ఫెర్టిలైజర్ షాప్ దగ్ధం



**తొలిసమయం, ఇల్లందు.మే, 19.** పట్టణంలోని స్థానిక జగదాంబ సెంటర్ లో గల శ్రీ ఆదిత్య సాయి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ ఆదివారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వ్యవసాయానికి ఉపయోగపడే ఎరువులు పురుగు మందులు పూర్తిగా దగ్ధమైంది. సుమారు రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. అప్పటికే సరుకు పూర్తిగా కాలిపోవడంతో షాప్ యజమాని, కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖసాగరంలోకి వెళ్లారు. సంఘటనా స్థలానికి ఫైర్ డిపార్ట్మెంట్ చేరుకొని మంటలు ఆర్పడం జరిగింది. అప్పటికే ఆస్తి నష్టం పూర్తిగా జరిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.

## సింగరేణి పరిశ్రమ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి వాస్తవ లాభాలపై వాటా 40% జాప్యం లేకుండా చెల్లించాలని కొప్పుల వెంకటేశ్వర్లు ని కలిసి విజ్ఞప్తి చేసిన యాదగిరి సత్తయ్య అధ్యక్షులు



**తొలిసమయం, ఇల్లందు.మే, 19.** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా సెంటినరీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు డైరెక్టర్ పా) గారిని కలిసి మెమోరాండం అందించిన అనంతరం లియాదగిరి సత్తయ్య అధ్యక్షులు,యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరంగా 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగిసింది ఇప్పటి వరకు ప్రకటించని వాస్తవ లాభాలు,జాప్యం లేకుండా వెంటనే ప్రకటించి 40% వాటాను పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని సంస్థ డైరెక్టర్ (పా) గారిని రామగుండం పర్యటనలో కలిసి చర్చించడం జరిగినది.2023-24 ఆర్థిక సంవత్సరంలో 70.12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 37వేల కోట్ల బిజినెస్ జరిగిందని, వాస్తవ లాభాలు లాభాలు రూ.4701 కోట్లు ప్రకటించి,సిఎస్ఆర్ నిధులు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ మళ్లింపులు మినహాయింపులు రూ.2289 కోట్లు, పోను, రూ.2412 కోట్లలో దానిలో 33% అంటే 795.96కోట్ల రూపాయలను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని తెలిపినారు.ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను 69.01మిలియన్ టన్నులు సాధించారని, వేల కోట్ల వ్యాపారం జరిగిందని, గత సంవత్సరం పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 40% ప్రకటించాలని విజ్ఞప్తి చేసినారు,గతంలో ఇచ్చిన లాభాల వాట వివరాలు.

- 2015-2016: 23%- 2016-2017: 25%- 2017-2018: 27%
- 2018-2019: 28%- 2019-2020: 28%- 2020-2021: 29%
- 2021-2022: 30%- 2022-2023: 32%- 2023-2024: 33%

కార్మిక కుటుంబాలకు పిల్లల చదువులు కాలేజీ హాస్టల్ స్కూల్స్ ఫీజులు చెల్లించుటకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా ఉంటుందని, త్వరితగతిన పూర్తి చేసి జూన్ మాసంలో చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినారు.పాల్గొన్న నాయకులు రౌతు రమేష్ ఏరియా కార్యదర్శి, దోనికెల రమేష్, తిరునహరి కిరణ్ కుమార్,సల్ల వేణు, పాక కృష్ణ, కందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటకు నూతన ఎమ్మార్వో



**తొలిసమయం, ఇల్లందు.మే, 19.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట (మం ) నూతన ఎం.ఆర్.ఓ గా భగవాన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తాసిల్దార్ లేకపోవడంతో ఆరు నెలలుగా డిప్యూటీ తాసిల్దార్ వాణి బాధ్యతలు తీసుకొని కృషి చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎమ్మార్వో మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు.

## మొక్కుబడిగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం !

ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన



చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవ సాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయించాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడు కోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడి గా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది. ఈ విధంగా మనం చేస్తున్న అకృత్యాల వల్ల కార్బన్ ఉద్గారం ఎక్కువ కావడం తో వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధులు,వివిధ రకాల మెదడు, గుండె సమస్యలు పెరుగుతున్నాయి. వాయు కాలుష్యం పెరిగి తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులు, ఉబ్బసం, మెదడులో రక్తం గడ్డ కట్టడం, కంటిచూపు మందగించడం లాంటిరుగ్మతలు ఎక్కువ అవుతున్నా యని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి. నేడు మనం నిత్యం వాడే పాలు పండ్లు కూరగాయలు కలుషితమౌతున్నాయి. అలాగే పండించే పంటలు కాష్యంబారిన పడుతున్నాయి. ఈ పదార్థాలు తినడం వల్ల కూడా విపరీతమైన ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నాం. కాలుష్యం ఫలితంగా ప్రపంచంలో మానవజాతి నయం చేయలేని భయంకర రోగాలబారిన పడి వైద్య, ఆరోగ్య రంగానికి సవాల్‌గా పరిణమిం చడం చూస్తున్నాం. అతి పారిశ్రామికీకరణ అన్నది మానవాళిని దెబ్బతీస్తుందని గుర్తించాలి. పచ్చని పంట పొలాలు విషతుల్యం అవుతాయి. ఇటీవల విశాఖలో జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటన తక్కువదేమీ కాదు. ఇలాంటి పరిశ్రమలు అవసరమా అన్నది ఆలోచన చేయాలి. మనకున్న భూమిని, ప్రకృతిని కాపాడుకునేందుకు గట్టి సంకల్పం కావాలి. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీక రణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖం డ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తి నప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంక పర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

# ఇల్లందు వాసవి క్లబ్‌కి సన్మానం

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో విఎన్ డైమండ్ స్టార్ కే సిజి ఎఫ్ ఇరుకుల రామకృష్ణ**

**ఇల్లందు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కు సన్మానం**



**తొలిసమయం, ఇల్లందు.మే, 19.**
ఆదివారం రోజు నా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట సురేంద్రపురి లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ లో ఈ సంవత్సరము ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ తీసుకున్న నిర్ణయం, వాసవి క్లబ్ స్థాపించి 25 సంవత్సరాల పైబడిన క్లబ్బులను మాజీ అధ్యక్షులు వారిని గుర్తించి వారి చేసిన సేవలకు ప్రతి ఒక్క అధ్యక్షునికి సన్మానం చేయడం జరిగింది ఇల్లందు లో వాసవి క్లబ్ 1993లో గౌరీశెట్టి పురుషోత్తం స్టార్ట్ చేశారు ఆ సంవత్సరం నుండి 2024 వరకు చేసిన అధ్యక్షులకు మరియు 2025 కొనసాగుతున్న అధ్యక్షులు వారికి కూడా సన్మానం చేయడం జరిగింది వాసవి క్లబ్ ఓన్లీ వాసవిన్స్ మాత్రమే ఉంటారు కానీ సేవ మాత్రం అన్ని కులాలకు చేయడం జరుగుతుంది ఆర్యవైశ్య మిత్రులు ఎవరైనా వాసవి క్లబ్ లాభాలు పొందాలనుకుంటే ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు మెంబర్షిప్ చేసుకొని ఉండవల ను వారికి వడ్డీ లేని రుణాలు గాని నిరుపేద ఆర్యవైశ్యులు చదువుకోవాలన్నా వారు మెంబర్షిప్ కంపాలి సారి తీసుకొని ఉండాలి,మాజీ అధ్యక్షులు చందా చంద్రశేఖర రావు, తేలుకుంట్ల మోహన్ రావు, పాబోలు ప్రభాకర్, పల్లెర్ల సీతయ్య, జొన్నల ఉపేంద్రనాథ్, చీదిరాల లింగయ్య, వ్యామసాని జనార్దన్ రావు, గౌరీశెట్టి కృష్ణ, దొడ్డ రాజు, పుల్లూరు రవికుమార్, పుల్లూరు సతీష్ కుమార్, చంద్రుపట్ల రోశయ్య, 2025.ఇయర్ ఇల్లందు ప్రెసిడెంట్ భువనగిరి రవి కిరణ్ వీరికి షీల్డ్ తో పాటు సన్మానం చేయడం జరిగింది నిరుపేదలకి, వికలాంగులకి వన్ ఇయర్ క్యాలెండర్ ఈవెంట్స్ ప్రకారంగా ప్రజలకి వాసవి క్లబ్ అనే సంస్థ చేయబడుతుంది, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ మీరు ఇల్లందు వాసవి క్లబ్ స్థాపించి 33 సంవత్సరంలో అవుతున్న సందర్భంగా సర్వీస్ బాగా చేశారు ఇక కూడా అలానే కొనసాగించాలని చెప్పేసి చెప్పడం జరిగింది వాసవి క్లబ్ ద్వారా సరస్వతి పథకం ద్వారా నిరుపేద విద్యార్థులు ఎవరైనా ఇద్దరికీ స్కాలర్షిప్ లాగా 2500, 2500 ప్రతి క్లబ్ కు ఇస్తామని చెప్పడం జరిగింది , మరియు నోట్ బుక్స్ వినియోగించుకోవాలి అన్నారు

## ఐసిడిఎస్ ప్రాజెక్టులో వసూళ్ల దందాపై జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ప్రాథమిక విచారణ



**తొలిసమయం, ఇల్లందు.మే, 19.**
టేకులపల్లి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టులో వసూళ్ల దందాపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ( డి. డబ్ల్యు. ఓ ) స్వర్ణలత లేనినా ప్రాథమిక విచారణ టేకులపల్లి-2 అంగన్వాడి టీచర్ని అడగగా గత మూడు సంవత్సరాల నుండి మే నెల వస్తే సిడిపిఓకి సూపర్వైజర్లకి చాలా సంతోషంగా ఉంటుంది ఎందుకంటే మే నెలలో వసూలు చేయడం ఆనవాయితీ డబ్బులు వస్తాయని చాలా సంతోషం ఇప్పటి వరకు వసూలు చేసిన డబ్బులు 7,98,000 లక్షల రూపాయలని ఇలాంటి వారిని వదిలి పెట్టవద్దు నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని కే భద్రమ్మ వచ్చిన జిల్లా అధికారికి వివరణ ఇచ్చినారు టేకులపల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ మంగతారను ప్రశ్నించగా నాకు ఏమి తెలియదంటూ సూపర్వైజర్లు నాకు తెలియకుండా వసూలు చేశారంటూ తప్పించుకోవడం కొరకు సర్వ ప్రయత్నాలు చేస్తూ మాట్లాడుతుంది కానీ జిల్లా అధికారి వారిపై చర్య తీసుకుంటానని పై అధికారి ఆర్. జె. డి గారికి తెలియజేస్తానని ఈ కేసు నావల్ల కాదు అంటూ చేతులెత్తేసింది అంగన్వాడి టీచర్ జిల్లా అధికారినీ తమరు చట్టరీత్యమైన చర్యలు తీసుకునేలా చేయాలని విన్నవించుకోవడం జరిగింది.

# దంతాలపల్లి మండల యూత్ కార్యవర్గం ఎన్నిక

**తొలి సమయం దంతాలపల్లి మే 19**
ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా,, రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కొడుపుగంటి హరికృష్ణ, దంతాలపల్లి మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు దంతాలపల్లి మండల యూత్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**మండల యూత్ ఉపాధ్యక్షులుగా**

1.వల్లపు మహేష్2.,పులుగుజ ప్రశాంత్ మండల యూత్ సెక్రటరీగా 1.గునుగంటి గురుమూర్తి2., దాసరి సందీప్,3.చేరుకు వంశీ.4. బానోత్ మహేష్ మండల యూత్ జాయింట్ సెక్రటరీగా 1.మద్దిరాల రమేష్2. చిలుమల సంపత్3., కార్పోతుల జంపన్న. మండల యూత్ కమిటీ మెంబర్స్ గా: 1.పూజారి విష్ణు,2. గుమ్మడవెల్లి మహేందర్,3. కాగు హరీష్4, కొమ్ము మధు,5 బోడపాట్ల సతీష్, మండల సేవాదళ్ అధ్యక్షునిగా మంగి సంపత్. దంతాలపల్లి మండల యూత్ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసి వైస్ చైర్మన్ తోరూర్ దంతాలపల్లి మండల అధ్యక్షులు భట్టు నాయక్ జిల్లా నాయకులు రాంరెడ్డి , కొమ్మినేని సతీష్, పోన్నేటి బాలాజీ, దుండి వెంకటేశ్వర్లు, ఎర్రం వెంకట రాములు గారు, జానీ పాషా, పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన పంచముఖ ఆంజనేయ స్వామి

**శ్రీ స్వయంభు చిగురుమామిడి పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం**

**కోటి యాబై లక్షల రూపాయలతో అన్ని హంగులతో ఆలయ నిర్మాణం**

**మరో కొండగట్టును తలపించేలా దిన దిన అభివృద్ధి**

**ఈనెల 23న విగ్రహ ప్రతిష్ట**

**శ్రీ గురూజీ ఉమేష్ స్వామీజీ వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

**చిగురుమామిడి, మే 19**
విగ్రహ ప్రతిష్టకు ముస్తాబై కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం. 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం.23న విగ్రహ ప్రతిష్ట కోటి 50 లక్షల రూపాయలతో అన్ని హంగులతో ఆలయ నిర్మాణం మరో కొండగట్టు తలపించేలా దిన దిన అభివృద్ధి చెందుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం శ్రీ గురూజీ ఉమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాలు. కోరిన కోరికలు తీరుస్తూ భక్తులకు బంగారంగా వెలుగొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులో శ్రీ స్వయంభు పాము బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం ఆలయ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్వామీజీ తెలిపారు. ఆదివారం ఉమేష్ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా చాలా అరుదైన నాగసర్ప పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఈనెల 23న



ప్రతిష్టించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దాదాపు కోటి 50.లక్షల రూపాయలతో రాతిశీలలతో అన్ని అంగులతో అందంగా తీర్చిదిద్దారు. 2015వ సంవత్సరంలో చిగురుమామిడి, సుందరగిరి గ్రామ శివారు మధ్యలో గల పంబండ పై పంచముఖ ఆంజనేయ స్వామి స్వయంభుగా వెలిసినట్లు చెప్పారు. 10 సంవత్సరాల కాలంలో లక్షలాదిమంది భక్తులు నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల భక్తులతో కిటికీటలాడుతూ కాషాయం మయంగా దిన దిన అభివృద్ధి చెందుతుందని స్వామీజీ వివరించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# ఆదివాసీ మహాగర్జన సభ లో

# "మారుమ్రోగిన ఆదివాసి హక్కుల శబ్దం"

**తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి తో ఆదివాసీ హక్కుల పోరాటం సాగిద్దాం..**

**ఏజెన్సీలో 100% ఆదివాసీలకే ఉద్యోగాలు కేటాయించాలి**

**1956 లోనే అంబేద్కర్ వీళ్ళను విముక్త జాతుల అన్నారు, ట్రైబల్స్ లో చేర్చరాదు అన్నారు. దీనికి సంబంధించిన చారిత్రక ఆదారాలు ఉన్నాయి**

**18 తారీకు ఆదివారం ఒక నాటి ఆదివాసీల బొగ్గుట్ట , నేటి ఇల్లందు సింగరేణి హైస్కూల్ ప్రాంగణమంతా ఆదివాసీ జనం, తమ చట్టాల అమలు, హక్కుల సాధన , జాతి అస్తిత్వ నినాదాల తో హోరెత్తించింది. ఈ సందర్భంగా ఆదివాసీల సంప్రదాయ రేలా నృత్యాలు, వాయిద్యాల నడుమ ఆదివాసీ మహా గర్జన విజయవంతం అయ్యింది" . ఇది 9 డిసెంబర్ 2025 న జరుగబోయే పూర్తి స్థాయి ఆదివాసీ మహాగర్జన సభకు సన్నాహక సభ నిర్వహించి, మలిదశ ఆదివాసీ హక్కుల పోరాటానికి నాందిగా నిలిచింది.**







**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 18:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణ కేంద్రంలోని ఫారెస్ట్ గ్రౌండ్ నుండి ఆదివాసీ మహా గర్జన సభ మహార్యాలీ సాయంత్రం 5 గం"లకు వేలాది మంది ఆదివాసీలతో ప్రారంభం అయ్యింది. చట్టాల అమలు, హక్కుల నినాదాలు,సంప్రదాయ వాయిద్యాలు, నృత్యల తో ప్రారంభమైన ర్యాలీ తదనంతరం పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ , కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ పురవీధుల గుండా సుమారు మూడు కిలోమీటర్లు ర్యాలీ కొనసాగింది, ఇల్లందు పట్టణ ప్రజలు ఈ ర్యాలీని ఆసక్తికరంగా వీక్షించారు.ర్యాలీ సింగరేణి హైస్కూల్ ప్రాంగణానికి సాయంత్రం 6గం"లకు చేరింది. తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కల్తీ సత్యనారాయణ అధ్యక్షతన మహా గర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ సొసైటీ జాతీయ కన్వీనర్ జేజే రాంబాబు రిటైర్డు %ణ+వీ , +ూ×ూ% మాట్లాడుతూ, లంబాడాలకు ఎస్టీలుగా కొనసాగడానికి చట్టబద్ధత లేదు అనడానికి అనేక ఆధారాలున్నాయన్నారు. మహారాష్ట్రలో 1956 న రాజ్యాంగ నిర్మాత స్వయానా అంబేద్కర్ గారే లంబాడాలను విముక్త జాతుల కింద ఉంచాలి తప్ప, అడవిలో నివసించే ట్రైబల్స్ లో చేర్చరాదని అన్నారని అన్నారు. 1951లో లంబాడాల జనాభా 4లక్షల 8 వేలు అయితే,జనసాంద్రత చీమలదండులాగా ఇబ్బడి ముబ్బడిగా ఎలా పెరిగిందో ప్రజలు అందరూ గమనించాలని అన్నారు. భద్రాచలం కొత్త గూడానికి గవర్నర్ రాకుండా, అసలు విషయాలు నిగ్గు తేల్చకుండా, రాజకీయ పార్టీలు అడ్డుకుంటున్నాయి అని అన్నారు. 1976 పెట్టిన బిల్లు పార్లమెంట్లో వీగిపోయింది అన్నారు. ఎట్టి పరిస్థితిలో చట్టబద్దతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణా ఉద్యమాన్ని ప్రేరణగా తీసుకొని ఆదివాసీ హక్కుల పోరాటం కొనసాగుతుంది అన్నారు, బ్రిటిష్ ప్రభుత్వం ,నైజాం ప్రభుత్వం పోరాటాల ద్వారానే తలవోగ్గింది అన్నారు తెలంగాణ ఉద్యమంలో పరస్పర వ్యతిరేక భావజాలాలు కలిగిన ఆర్ఎస్ఎస్ నుండి కమ్యూనిస్టులు వరకు పాల్గొన్నారు అన్నారు.. పోలీస్ లు కూడా ఆనాటి తెలంగాణ ఉద్యమానికి సహకరించా రన్నారు. అదే స్ఫూర్తితో ఆదివాసి సమాజం కూడా రోడ్డెక్కాలి అన్నారు. రానున్న రోజుల్లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరిక చేశారు. ప్రభుత్వాలను ఉక్కిరిబిక్కిరి చేసి మాత్రమే మన హక్కులను సాధించగలుగుతామని అన్నారు. ఆదివాసి ఉద్యోగ విద్యావంతులు, విద్యార్థులు పోరాటానికి నడుంబిగించినా, ఆదివాసి ప్రజా ప్రతినిధులకు సోయి రాకపోవడం విడ్డురంగా ఉన్నది అన్నారు. అసెంబ్లీలో పార్లమెంటులో ఆదివాసి ప్రజాప్రతినిధులు జాతి సమస్యల పట్ల కనీసం ప్రశ్నిస్తలేరని ఆవేదనపడ్డారు. ఆదివాసీ యువత ఉపాధి లేక నిర్వీర్యం అయిపోతున్నారని అన్నారు. ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు పోడియం బాలరాజు మాట్లాడుతూ.. మావోయిస్టుల పేరున ఆదివాసీలను పోలీసులు చంపుతున్న నేపథ్యంలో శాంతి చర్చలు జరపాలంటున్న పార్టీలకు, నాయకులకు 48 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీలకు జరుగుతున్న ఘోరమైన అన్యాయం ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ ఆదివాసీ మనుషులు మాయం అవుతున్నారని, వాళ్ళ ఆచూకి కానరాకుండా పోతున్నా, ఆదివాసీ అమ్మాయిల పై అఘాత్యాలు జరుగుతున్నా, కాని ప్రభుత్వాలు నిలక్ష్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు, విద్యా ఉద్యోగ అవకాశాలు, 99 శాతం లంబాడాలే కొట్టుకు పోతున్నారని అన్నారు, హాస్టల్స్ లో వాళ్ళ సంఖ్య ఎక్కువ కావడం వలన, బాషా వేరుగా ఉండడం వలన ఆదివాసీ విద్యార్థులు కలిసి చదువ లేక డ్రాప్ అవుట్ అవుతున్నారని అన్నారు. ఆదివాసి 9 తెగల సమన్వయకర్త, కోయ పున్యం ధర్మ ప్రచారక్, చుంచు రామకృష్ణ మాట్లాడుతూ. పదవులు రాజకీయ ప్రయోజనాలకే పరిమితం అవుతున్న ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసీ సమస్యను ఓటు బ్యాంక్ కోణం లోనే చూస్తున్నారని ఆరోపించారు,ఇల్లందులో నిర్వహించిన మలిదశ ఆదివాసీ మహా గర్జనసభకు ఆహ్వానించినప్పటికీ ఆదివాసీ మంత్రులు ఎమ్మెల్యేలు గైరాజరుకావడాన్ని జాతి గమనించాలని అన్నారు. ఆదివాసీ ఓట్లు కావాలి కాని అంతరించి పోతున్న ఆదివాసీల గురించి కిమ్మనకుండా, చట్ట సభల్లో పదవులు అనుభవిస్తున్నారని నిప్పులు చెరిగారు. జాతి అస్తిత్వం కోసం నిర్వహించిన సభకు హాజరు కాని మొత్తం ఆదివాసీ ప్రజా ప్రతినిధుల జాబితాను వేదికపై ఉటంకించారు.కలిసి వచ్చే వారితో ఉద్యమాన్ని భలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగ సాంస్కృతిక సంక్షేమ సంఘం నాయకులు గె డం జనార్ధన్, తెల్లం వెంకటేశ్వరరావు, బుగ్గ రామనాథం, జోగ రాంబ్రహ్మం, మెట్ల పాపయ్య, చాట్ల శ్రీను, గొగ్గేల రామస్వామి, జారే కృష్ణ, పోలేబోయిన రామస్వామి ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ యువత మహిళ శ్రేణులు పాల్గొన్నారు.

